నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం 2 ఫిబ్రవరి 2024 పేజీలు 8
పల్నాడు జిల్లా

# వికసిత భారత్

## నిర్మలంగా నిర్మలమ్మ బడ్జెట్



- రూ.7 లక్షల వరకు ఆదాయం పన్ను మినహాయింపు
- ప్రత్యక్ష,పరోక్ష పన్ను చెల్లింపులు యధాతధం
- విడిభాగాలపై దిగుమతి సుంకం10 శాతం తగ్గింపు
- స్మార్టు ఫోన్ల ధరలు తగ్గే అవకాశం
- పరీక్షల విధానంలో కేంద్రం కొత్త బిల్లు
- 6వ సారీ కేంద్రంలో బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు
- మురార్జి దేశాయి రికార్డు సమం చేసిన నిర్మలమ్మ

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా

సభ్‌కా సాస్..సభ్‌కా వికాస్ నినాదంతో ముందుకు వెళుతోన్న నరేంద్రమోడి నేతృత్వంలోని కేంద్రం ప్రభుత్వం అందరికీ అన్నీ సదుపాలు కల్పిందుకు అన్నఈ మార్గాలను సుగమమం చేస్తుంది.ఒక వైపు పారిశ్రామిక రంగం అభివ&బుద్ధి కోసం కృషి చేస్తూనే మరో వైపు ప్రజల మౌలిక వసుతుల కల్పనలో ప్రయాత్నాలు చేస్తోంది.ప్రజల మౌలిక వసరులు అభివృద్ధి సాధిస్తే ప్రజల జీవన ప్రమానాలు మెరుగు అవుతాన్న సంకల్పంతో కేంద్రం బడ్జెన్ కూడా ప్రవేశ పెడతుతోంది. కాగిత రహిత (డిజిటల్) సమాజం వైపు పరుగులు పెడుతుందని తెలియజేయడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ టాబ్ ను చూసి బడ్జెట్‌ను

మిగతా 3వ పేజీలో





## ఒక సామాన్యుడిని గెలిపించడానికి
# నేను సిద్ధం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్

పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 75 సంవత్సరాల చరిత్రలో మొట్టమొదటిసారి నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గం నుండి ఒక బీసీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ని వైసిపి పార్టీ నిలబెడుతుందని ఆయన గెలిపించడానికి సిద్ధమన్నారు. ప్రజలు ఆలోచించాలని, రాజకీయాలు మారిపోయాయని, ఇప్పటివరకు డబ్బున్నవారే ఎక్కువగా పోటీలో నిలబడ్డారని, ఇటువంటి రాజకీయాలకు తెరదించుతూ మార్పు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేశారన్నారు. సామాజిక న్యాయం కోసం అట్టడుగు వర్గాలు బాగుకోసం కింద స్థాయి నుంచి పైకి వచ్చిన నాయకులను ఇంకా ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి ఉద్దేశం అన్నారు. నియోజవర్గాల్లో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ పార్లమెంటరీ స్థానాల్లో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను కూడా గెలిపించుకుని వైసీపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఒక సామాన్యుడైన అనిల్ కుమార్ యాదవ్ పార్లమెంటరీ స్థానం నుండి పోటీ చేస్తానని, కష్టాల్లో పాలు పంచుకుని అభివృద్ధి బాటలో నడిపేందుకు ముందుకు వచ్చినందుకు అనిల్ కుమార్ యాదవ్ కు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన

మిగతా 3వ పేజీలో

# గురజాల నియోజకవర్గంలో 3వేల ఎకరాల కబ్జా

నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలోప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములు వైసిపి నేతలు కబ్జా చేశారని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆరోపించారు. గురువారం పిడుగురాళ్లలో విలేకరుల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో వైసీపీ నాయకులు బరితెగించిన వ్యవహారం చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో దాదాపు 3 వేల ఎకరాలు ప్రభుత్వ భూములను ఆక్రమించారన్నారు.సర్వే నెంబర్లు మార్చి ప్రభుత్వ రికార్డుల్లో కనబడకుండా చేసి అమ్ముకుంటు రన్నారు. కొన్ని చోట్ల బ్యాంకుల్లో పెట్టి లోన్లు తెచ్చుకున్నారన్నారు. కొన్నిచోట్ల అక్రమ మైనింగ్ చేస్తున్నారన్నారు. పిడుగురాళ్లలో చెరువు ప్రాంతంలో నిషేధిత భూములుగా ఉన్న చెరువు ప్రాంతాన్ని సర్వే నంబర్లు మార్చి రికార్డ్స్ లో ఎక్కించారన్నారు. ఎకరం రూ.కోటిన్నర రూపాయలకు అమ్మాలని చూస్తున్నారన్నారు. పిడుగురాళ్ల లోని చెరువు ప్రాంతంలో బైపాస్ రోడ్డు పక్కన ఉన్న 4 ఎకరాల భూమిని ఆపుకొని సర్వే నంబర్ : 579 మరియు మరికొన్ని సర్వే నంబర్లలో అడంగల్ 1బి (1బి) ఎక్కించి, దానిని అమ్మాలని చూస్తున్నారు అన్నారు.పిడుగురాళ్ల మండల మాజీ జెడ్పిటిసి రామిరెడ్డి, వీఆర్వో సత్యారెడ్డి, స్టాంపు రైడరు లింగా రెడ్డిలు ప్రయత్నం చేస్తున్నట్లు తను దృష్టికి వచ్చిందన్నారు.రెవెన్యూ అధికారులు, సబ్ రిజిస్ట్రర్లు కన్సన్ ఆర్డీవో వీళ్ళందరూ దీనిపై

మిగతా 3వ పేజీలో

- ఆక్రమంలో బరితెగించిన వైసిపి నేతలు
- నిషేధ చెరువు భూములకు సర్వే నెంబర్లు మార్చి ఆక్రమణ
- ఎకరం రూ.కోటి చొప్పున అమ్ముకున్నారు
- ఈ ప్రక్రియ అంతా ఎమ్మెల్యే కాసు కనుసన్నలలోనే
- మాజీ ఎమ్మెల్యే యరపతినేని ఆరోపణ



## స్వచ్ఛంద రక్తదాన శిబిరం




వినుకొండ, మేజర్‌న్యూస్
స్థానిక శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఎన్ ఎస్ ఎస్, ఆర్ ఆర్ సి లు సంయుక్తంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నరసరావుపేట సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరమును నిర్వహించడం జరిగినది . శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాసరావు ప్రారంభించారు శిబిరాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రతి ఒక్కరు రక్తదానం చేసి సాటి మానవులకు ప్రాణదాతలు అవ్వాలని ప్రతి విద్యార్థి రక్త వర్గీకరణ చేయించుకోవాలని ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి అంజయ్య రెడ్ రిబ్బన్ క్లబ్ (ఆర్ ఆర్ సీ) కోఆర్డినేటర్ బి ఆర్ కే . కిషోర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వినుకొండ బ్రాంచ్ చైర్మన్ బెల్లంకొండ ప్రసాద్ వారి బృందం కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించారు ఈ శిబిరంలో 31 మంది విద్యార్థులు మరియు అధ్యాపకులు రక్తదానం చేశారు 150 మంది విద్యార్థులకు రక్త వర్గీకరణ నిర్వహించారు .

## కొండపై పనులను పరిశీలించిన దేవాదాయశాఖ




వినుకొండ,మేజర్‌న్యూస్
కొండపైన చేసియున్న శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ పి. పరమేశ్వరప్ప, నిర్మాణమునకు స్టేట్ స్థపతి. మోహన్, వారి బృందం పరిశీలన నిమిత్తం కొండపైన ప్రత్యేక పూజలు అనంతరం వినుకొండ పట్టణ అభివృద్ధి సేవా సంఘం సభ్యులతో కలిసి దేవాలయ నిర్మాణమును ప్రత్యేక బృందం చే పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఈ దేవాలయము ప్రాచీన సంపద ఇటువంటి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని శరవేగంగా నిర్మాణ పనులను జరిపించడం చాలా గొప్ప విషయ ంగా పరిగణించారు ఈ రామలింగేశ్వర స్వామి దేవస్థానం దేశంలో ని భూమధ్యరేఖ కు 90 డిగ్రీల కోణంలో ఉంది చాలా విశేషమైనదిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో కొల్లి. హనుమంతరావు, శివ, మోహన్, గంధం. బాలిరెడ్డి, పులిపాటి. రామారావు, ములకా. రామ తులసి రెడ్డి, జాజుల .మాల్యాద్రి ,కబ్బాయి, తదితర సభ్యులు పాల్గొన్నారు .

## సత్తెనపల్లి ఆర్డీవోగా మురళి... డి ఎస్ పి గా గోపీనాథ్ బాబు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
సాధారణ ఎన్నికలు- 2024 నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించిన అధికారులను బదిలీ చేస్తూ ఆయా శాఖల ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సత్తెనపల్లి డివిజన్లో అధికారులు బదిలీలు జరిగాయి. సత్తెనపల్లి ఆర్డీవోగా వి. మురళి నియమితులయ్యారు. ఆయన ఇప్పటి వరకు గుడివాడ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఆర్డీవోకు పనిచేసిన ఆర్ ఎల్ ఎన్ రాజకుమారిని ఏలూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా బదిలీ పై వెళ్లారు. అదేవిధంగా సత్తెనపల్లి డిఎస్పీగా పని చేసిన బి ఆదినారాయణను దిశ ఈ.జికి బదిలీ చేశారు. కాగా రాజమహేంద్రవరం క్రైమ్ బ్రాంచ్ నుంచి జి.సి. గోపీనాథ్ బాబును సత్తెనపల్లి డిఎస్పీగా నియమించారు. ఇక సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కు స్థాయి పెంచుతూ సిఐ అధికారిని నియమించారు. ప్రకాశం జిల్లా కంభం సర్కిల్లో పనిచేస్తున్న ఎం రాజేష్ కుమార్ ను, సత్తెనపల్లి రూరల్ స్టేషన్ కు సిఐ గా నియమించారు. సత్తెనపల్లి రూరల్ సర్కిల్ కు మీసాల రాంబాబును సీఐ గా నియమించారు. ఆయన ఇప్పటివరకు పొన్నూరు రూరల్ సిఐ గా పని చేశారు. ఇక పోతే సత్తెనపల్లి తహసీల్దారుగా పని చేస్తున్న సురేష్ నాయక్ ను, ఎంపీడీవో గా పనిచేస్తున్న జీ.వి. సత్యనారాయణ లను ప్రకాశం జిల్లాకు బదిలీ చేశారు. వీరి బదిలీ ఉత్తర్వులు గురువారం ఆయా శాఖల కార్యాలయాలకు అందాయి.

# "కన్నా" సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు







సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం లోని అధికార పార్టీ వైస్సార్సీపీ నుండి మాజీ మంత్రి వర్యులు కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో గురువారం తెలుగుదేశం పార్టీలో చేరికలు జరిగా యి. సత్తెనపల్లి పట్టణంలోని ఆటో నగర్ యూని యన్ ప్రెసిడెంట్ షేక్ సిలర్, వైస్ ప్రెసిడెంట్ తోట రాజా ఆధ్వర్యంలో (22 కుటుంబాలు) షేక్ ముస్తఫా, కె వెంకటేశ్వరరావు, జి శ్రీనివాసరావు, శ్రీను మేస్త్రి, మున్నా మేస్త్రి,రబ్బాని, అబ్దుల్ మేస్త్రి, భాష, సాంబశివరావు, మహమ్మద్, జిలాని, రాము, డి వెంకటేశ్వరరావు, గౌస్, బాజీ, శివాజీ, సుభాని, బాజీ, ట్రాక్టర్ మెకానిక్, షఫీ ఆటో మెకానిక్ ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు, మెకానిక్స్ అండ్ వర్కర్స్ అధికార వైసిపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ సాదరంగా ఆహ్వానించారు. పార్టీ లోకి చేరికల అనంతరం ఆటోనగర్ లోని "మిత్ర ఆటో వర్కర్స్ యూనియన్" ఆఫీసుని ప్రారం భోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి యేలినేడీ రామస్వామి, మున్సిపల్ వైస్- చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షులు కటకం రామకృష్ణ, దూద్ కే, సయ్యద్ మాబు, జాన్ బాబు, రాంబో బుడే, అబ్దుల్లాపట్టణంలోని ముస్లిం మైనారి టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో "కన్నా" ప్రత్యేక పూజలు..!!**


రాజుపాలెం మండలం, బెల్లంకొండ అడ్డరోడ్డు వద్ద గల "కోళ్లూరు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి" వారి దేవాలయంలో సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాజుపాలెం మండల పార్టీ అధ్యక్షులు పల్లపా టి పెద్దిరాజు, నియోజకవర్గ తెలుగుదేశం-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన "కన్నా"**

సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ ప్రప్రదంగా గురు వారం సత్తెనపల్లి మండలం గుజ్జర్లపూడి గ్రామం నుంచి మొదటి విడత ఎన్నికల ప్రచారంకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర పార్టీ కార్యనిర్వహక కార్య దర్శి వై రామస్వామి, భీమినేని వందనాదేవి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, పెద్ద సంఖ్య లో నాయకులు, కార్యకర్తలు, ఈ ప్రచారం లో పాల్గొన్నారు. గ్రామస్తులు కన్నా లక్ష్మీనారా యణకు బ్రహ్మరథం పట్టారు. ప్రచార రథం పై నుండి లక్ష్మీనారాయణ గ్రామస్తులకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు.

# మాచర్ల-కర్నూలు ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలి

మాచర్ల, మేజర్‌న్యూస్
మాచర్ల నుండి కర్నూలుకు నడుస్తున్న మాచర్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సర్వీసును నిలిపివే యడం సరైన నిర్ణయం కాదని, వెంటనే ఈ బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని పల్నాడు కు చెందిన ప్రయాణికులు కోరుతున్నారు. గత 20 సంవత్సరా లుగా మాచర్ల డిపో నడుపుతున్న ఈ బస్సు వల్ల రాయలసీమ ప్రాంతానికి వెళ్లే పల్నాడు వాసులకు అనుకూలంగా ఉండేది. అయితే నష్టం వస్తుందన్న సాకుతో మాచర్ల డిపో ఆర్టీసీ అధికారులు ఈ బస్సు సౌకర్యాన్ని నిలిపివేసినట్లు తెలిసింది. దీంతో ఆర్టీసీ అధికారుల నిర్ణయం పట్ల ప్రయాణికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ఈ రూటులో తరచూ ప్రయాణించే ప్రయాణికులు




ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. ముఖ్యంగా మాచర్ల,గురజాల నియోజకవర్గాలకు చెందిన ప్రయాణికులు రాయలసీమ ప్రాంతానికి వెళ్లడానికి వేరే మార్గం లేక ఇబ్బందికి గురవుతు న్నారు. అంతేకాక కర్నూలు వరకు ఈ బస్సు ద్వారా చేరుకొని అక్కడి నుండి కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు, బళ్ళారి వంటి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు కూడా సౌలభ్యంగా ఉండేది. ఈ ఆర్టీసీ బస్సు ఉదయం 6 గంటలకు మాచర్ల నుండి బయలుదేరి మధ్యాహ్నానికి కర్నూలు వెళ్లి, తిరిగి సాయంత్రానికి మాచర్ల చేరుకుంటుంది. ఈ క్రమంలో నష్టం పేరుతో ఆర్టీసీ అధికారులు ఈ బస్సు సౌకర్యాన్ని నిలిపివేయడం వల్ల రాయల సీమతో పాటు కర్ణాటక రాష్ట్రానికి వెళ్లేందుకు వేరే మార్గం లేక మాచర్ల,గురజాల నియోజకవర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున పల్నాడు ప్రాంత వాసుల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులువెంటనే ఈ బస్సు సౌకర్యాన్ని తిరిగి పునరుద్ధరించి సహకరించవలసిందిగా పల్నాడు ప్రయాణికులు కోరుతున్నారు.


## జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం...డ్రైవర్ కు తీవ్ర గాయాలు

యద్దనపూడి, మేజర్‌న్యూస్
మండల పరిధిలోని యద్దపాడు జాతీయ రహదారి పై ఎన్.యస్.ఎల్ నులు మిల్లు ఎదురుగా బుధ వారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో బస్ డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం తుని నుంచి కడపకు బ్రాందీ లోడుతో వెళుతున్న లారి నీ విజయ వాడ నుంచి నెల్లూరు వెళ్తున్న నెల్లూరు -1 డిపోకు చెందిన ఇంద్ర ఏసి కోచ్ బస్సు అతివేగంగా ముందు వెళ్తున్న లారీని ఢీ కొట్టడంతో బస్సు డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోవటం జరిగిందని తెలిపారు. అతన్ని 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తము చిలకలూరిపేట గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలిం చారు.ప్రయాణికులు ఎవ రికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం: చైతన్య

మాచర్ల, మేజర్‌న్యూస్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం కుం టుపడిందని , రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యా ర్థులకు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతుందని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర అధ్యక్షుడు వివిఎస్ చైత న్య అన్నారు. గురువారం మాచర్లలో జరిగిన పల్నాడు జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన పుటి నుండి ప్రభుత్వ విద్యారంగం పట్ల చిన్న చూపు చూస్తుందని అన్నారు. తండ్రి ఆశయాలను నెరవేర్చానని చెప్పిన ముఖ్యమ ంత్రి, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి తీసు కువచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని జీవో నెంబర్ 77 ద్వారా పీజీ విద్యార్థులకు ఫీజు రివర్స్మెంట్ రద్దు చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో



కి రాకముందు తన పాద యాత్రలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సంవత్సరం జనవరిలో ఉద్యోగం క్యాలెం డర్లను విడుదల చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఐదు సంవత్సరాలు పూర్తవుతున్న కూడా ఇంతవరకు నోటిఫికేషన్ పూర్తి చేయకుండా, నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో హడావిడిగా 6100 ఉపాధ్యాయ పోస్టులు మాత్రమే భర్తీ చేయా లని నిర్ణయిస్తూ జీవో చేయడం చాలా దారుణం అన్నారు. ఒకపక్క ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల చిన్నచూపు చూడడం హాస్యాస్పద మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ పోస్టుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. నాడు నేడు కింద విద్యార్థులకు కావాల్సి ంది రంగులు గోడలు కాదని విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించడానికి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారం గాన్ని బలోపేతం చేసే విధంగా కృషి చేయకపోతే రానున్న ఎన్నికల్లో విద్యార్థులు తగిన గుణపాఠం చెప్తారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చెన్నం రాజు, జలగం ఉషా కుమార్ పాల్గొన్నారు.

## చెన్నైలోని శివ్ నాడార్ యూనివర్సిటీలో 2024-25 సంవత్సరానికి ఓపెన్ అడ్మిషన్లు

**దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 3 ఏప్రిల్ 2024**

గుంటూరు, మేజర్ న్యూస్ : శివ్ నాడార్ యూనివర్సిటీ, చెన్నై అండర్ గ్రాడ్యుయేట్ కార్యక్రమానికి 2024-25 సంవత్సరానికి ప్రవేశాలను తెరిచింది. చెరబోయే అభ్యర్థులందరికీ చేరిక మరియు సౌకర్యాన్ని పెంపొందించడానికి విశ్వవిద్యాలయం శివ్ నాదర్ యూనివర్శిటీ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (ఎస్ ఎన్ యు సి ఈ ఈ) 2024ని కలిగి ఉంది. ఈ కంప్యూటర్ ఆధారిత ఆన్లైన్ పరీక్ష ప్రపంచమంతటా అందుబాటులో ఉంటుంది. అది విద్యార్థులకి పరీక్ష కోసం వారికి నచ్చిన స్థానిక కేంద్రాన్ని ఎంచుకోవడానికి అవకాశాన్ని అందిస్తుంది. అతర్జాతీయ విద్యార్థులను ఆకట్టుకోవడానికి యూనివర్సిటీ దుబాయిలో ఒక పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. నమోదు చేసుకోవడానికి, దయచేసి https://www.snuchennai.edu.in/admissionలో లాగిన్ అవ్వండి.

**అర్హత ప్రమాణం:**
గ్రేడ్ 12వ తరగతి బోర్డు పరీక్షలను పూర్తి చేసిన లేదా హాజరైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ప్రవేశ పరీక్ష (ఎస్ ఎన్ యు సి ఈ ఈ) తర్వాత ఇంటర్వ్యూ ఆధారంగా ప్రవేశం ఉంటుంది మరియు బోర్డ్ ఎగ్జామినేషన్‌లో కనీసం 75% మార్కులను పొందవలసి ఉంటుంది.

## గురజాల నియోజకవర్గంలో 3వేల ఎకరాల కబ్జా

(మొదటి పేజీ తరువాయి)

ఎంక్వయిరీ చేసి వెంటనే ఆ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా ప్రకటించాలని యరపతినేని డిమాండ్ చేశారు. ఆక్రమణకు గురికాకుండా ప్రభుత్వ భూములను కాపాడాలాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారులపై ఉందన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎవరైతే భూమాఫీయాగ తయారై ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూములను అమ్ముకుంటున్నారో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నింటిపై ఎంక్వయిరీ వేస్తామన్నారు. సహకరించిన అధికారులందరినీ జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. అక్రమాలు చేసిన వైసిపి నాయకులను కూడా జైలుకు పంపిస్తామన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్ముకోవాలని చూసే వైసీపీ నాయకుల దగ్గర ఆ భూములను వ్యాపారస్తులు ఎవరూ కొనొద్దని యరపతినేని సూచించారు.వీళ్ళు చేసే అక్రమాలకు మీరు కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. వీటన్నింటిపై రేపు ఎంక్వయిరీ జరుగిన తరువాత స్వాధీనం చేసుకోవడం జరుగుదన్నారు. మీరు ఆర్థికంగా వైసీపీ నాయకుల చేతుల్లో ఇరుక్కుంటే, మీరు కూడా ఆర్థికంగా నష్టపోతారు. దయచేసి అర్థం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఇప్పటి నుంచి ఏ వైసీపీ నాయకులు అమ్మే భూమిని మీరు కొనొద్ద న్నారు.అక్రమంగా ప్రైవేటు ల్యాండ్స్ గానీ లేకపోతే ప్రభుత్వ ల్యాండ్స్ గానీ రికార్డులు మార్చి ఇష్టారాజ్యంగా అమ్ముకుంటున్న వైసీపీ నాయకులకు అధికారులు కూడా సహకరించొద్దని యరపతినేని సూచించారు.

## అంతర్జాతీయ స్థాయికి చేరిన మన ప్రభుత్వ విద్య

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య**
**విషపు రాతలపై విరుచుకుపడిన విద్యార్థులు**
**పద్ధతి మార్చుకోవాలని హితవు పలికిన పానుగంటి**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విద్యను అంతర్జాతీయ స్థాయికి చేర్చిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ దేశంలోనే సరికొత్త చరిత్ర సృష్టించారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీఈఆర్టీలో అంతర్జాతీయ విద్యా బోర్డు భాగస్వామ్యం కావడం ద్వారా ఎన్నో దేశాలకే అందని ద్రాక్షలా మిగిలిపోయిన అసాధ్యాన్ని మన రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానం సుసాధ్యం చేసినట్లైందని ఆయన అభిప్రాయపడ్డారు. దీన్ని మారుతున్న మన విద్యావ్యవస్థకు ఒక మైలురాయిగా... సగర్వంగా చెప్పుకోవచ్చని పానుగంటి వ్యాఖ్యానించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్టీఆర్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు దొడ్డా అంజిరెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ బొక్కా విఠల్ ఆధ్వర్యంలో గురువారం తిరువూరులోని వాహిని కళాశాలలో జగనన్న కాలేజ్ కెప్టెన్స్ పరిచయ కార్యక్రమం జరిగింది. అనంతరం పలు కళాశాలలకు చెందిన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న కాలేజ్ కెప్టెన్స్ విద్యార్థులతో మమేకమై జగనన్న హయాంలో జరిగిన మేలుపై వారిలో అవగాహన పెంచారు. జగనన్న హయాంలో మారిన విద్యా రంగం స్థితిగతులను సమగ్రంగా వివరించారు. బిగ్ స్క్రీన్స్ ద్వారా జరిగిన విద్యారంగం నాడు-నేడు కార్యక్రమాన్ని విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పానుగంటి చైతన్య మాట్లాడుతూ, విద్యాంతరాలను రూపుమాపేలా అంతర్జాతీయ విద్యాబోధనను (ఐబీ) సైతం ప్రభుత్వ బడుల్లో చదువుతున్న పేద విద్యార్థులకి అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని స్పష్టం చేశారు. ఇది మన విద్యావ్యవస్థకు దక్కిన అరుదైన గౌరవం కాదా...? మా విద్యార్థులకు అందిన వరం కాదా...? అని తాము అడుగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాసు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేష్, కార్యదర్శి చందు, జిల్లా నాయకులు సుభాష్, సాయి, కొండలరావు, ఇంద్ర, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించండి

- రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా
- శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తీసుకోండి
- గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని గుంటూరు రేంజ్ పాలరాజు జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం వినుకొండ టౌన్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న మూడు మాసాలు ఎన్నికల వాతావరణాన్ని తలపిస్తాయని, ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా సూచించారు. ముందుగా సమస్యాత్మక గ్రామాలను గుర్తించి అక్కడ పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు. అక్కడ శాంతిభద్రతల పరిరక్షణకు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనీ ఈ సందర్భంగా సూచించారు. ఆయా గ్రామాల్లోని సమస్యాత్మకమైన వ్యక్తుల మరియు రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించి, వారి కార్యకలాపాలను గమనించా లన్నారు. శాంతిభద్రతకులకు విఘాతం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క



పోలీస్ అధికారి మరియు సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగించడానికి ప్రయత్నిస్తే, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రవి శంకర్ రెడ్డి,అదనపు ఎస్పి( అడ్మిన్) ఆర్ రాఘవేంద్ర, ఏ ఆర్ డిఎస్పి చిన్ని కృష్ణ, డీఎస్పీలు కె.వి మహేష్, పల్లపు రాజు, ఆదినారాయణ, ట్రైనీ డీఎస్పీ జగదీష్, ఎస్బి సీఐ ప్రభాకర్ , ఇతర సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ నియామకాన్ని స్వాగతిస్తున్నా : కాసు

**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్ :** గతంలో ఆంధ్రాలో కేవలం ధనవంతులకే ఎంపీ, ఎమ్మెల్యే అయ్యే అవకాశం ఉండేది. కానీమన వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జగనన్న అన్ని వర్గాలకు రాజకీయాల్లో ప్రాతినిధ్యం కల్పించే అవకాశం ఇచ్చారు. ఎమ్మెల్యే అనిల్ నెల్లూరులో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పనులు చేశారు. ఈ 2024లో మన అనీల్ యాదవ్‌కు పార్లమెంట్ ఎన్నికలలో ఓటు వేసి అవకాశం ఇవ్వాలి. యాదవ్ కులానికి చెందిన ఆయన పేరును ప్రకటీంచడం పట్ల బీసీలు సంతోషం వ్యక్తం చేస్తున్నాను. జగనన్న నిర్ణయానికి మేమేంతో గర్విస్తున్నాం. భవిష్యత్తులో, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు వైఎస్సార్సీపీ పార్టీ పల్నాడు నుండి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ సారీ 175కి 175 ఖాయంమని ఎమ్మెల్యే కాసు అన్నారు.

# వికసిత భారత్

(మొదటి పేజీ తరువాయి)

చదివారు. గురువారం పార్టీమెంట్‌లో ఓట్ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్ అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెన్ ప్రవేశపెట్టడానికి కృషి చేశారు. మరో రెండు మాసాల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో వికసిత భారత్‌గా అభివర్ణించే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఉద్యోగులు, రైతులకు మేలు జరిగే విధంగా ఉంది.పన్ను విధానంలో కూడా కొద్దఇగా మార్పుతీసుకు వచ్చారు. వివిధ మార్గాల అభివృద్ధి కోసం కొత్తగా మూడు కారిడార్లను ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు.అదే విధంగా మొబైల్ రంగాన్ని అభివృద్ధి చేయాలన్న భావనతో వాటి విడిబాగాల సుంకాన్ని తగ్గించారు. గతంలో విడిభాగాల ఎగుమతి దిగుమతి సుంకం 15 శాతం ఉండగా, దానిని 10 శాతం కి తగ్గించారు. దీంతో మొబైల్ తయారీ రంగం భారీగా పెరిగే అవకాశం కనిపిస్తోంది. మొబైల్ విడిబగాల దిగుమతి సుంకం బాగా తగ్గటంతో స్మార్టు ఫోన్ల ధర కూడా తగ్గే అవకాశం ఉంది. ఇదిలావుండగా, రైతులకు సంబంధించిన అనేక రాయితీలు ప్రవేశ పెడుతున్నారు. ఇప్పటి వరకు కేంద్రం ప్రవేశ పెట్టిన అన్నీ బడ్జెట్లలో అనేక రాయితీలు, విత్తనాలకు సంబంధిన ధరలు తగ్గించడంలో అనేక పథకాలు కల్పించింది. అదే విధంగా గత పదేళ్ళలో భారత్ అనేక ఆర్థిక సవాళ్ళను ఎదుర్కొని నిలబడిందని నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. పరిశ్రల పరంగా అనేక పథకాలు ,రాయితీలు వెళ్ళడించి పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేవామని పార్లీమెంట్ సభ్యులకు తెలియజేశారు. వికత భారత్ నిర్మానమే లక్ష్యంగా రానున్న 2042 వరకు భారల్ వెలిగిపోతూనే ఉంటుందన్న లక్ష్యాన్ని నిర్ధేశించారు. ఇదిలా వుండగా , విద్యాపరంగా అనేక సంస్కరణలు తీసుకురావడానికి అనేక నిర్ణయాలు తీసుకుంటున్నారు. సరికొత్త బిల్లును తీసుకొస్తున్నారు. పరీక్షలలో అక్రమాలకు పాల్పడితే కొత్త చట్టం ప్రకారం 10 ఏళ్ళ జైలు శిక్ష, రూ.కోటీ రూపాయల జరిమానాను విధించే అవకాశం ఉంది. రైల్వేల పరంగా చూస్తే కొత్తగా కేటాయింపులు చేయలేదు. రైల్వేల అభివృద్ధి కోసం నిధులను కూడా ఇవ్వలేదు.అయితే ప్రధాన మంత్రి గతిశక్తి పథకం కింద ఇందనం, ఖనిజాలు,సిమెంట్ కింద మూడు కారిడార్ల నిర్మిస్తామని ప్రకటించారు. అదే విధంగా వందేమాతరం కింద రైళ్ళను అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు.కాగా, ప్రయాణికుల సౌకౌర్యాలను దృష్టిలో ఉంచుకుని భద్రత, సౌకౌర్యాలను మెరుగు పరుస్తామని నిర్మలా సీతారామన్ వెళ్ళడించారు.

**రికార్డు సాధించిన విత్తు మంత్రి నిర్మలమ్మ**

కేంద్రంలో వరుసగా ఆరు బడ్జెట్ల ప్రవేశ పెట్టిన ఘనత సాధించిన వారిలో మొరార్జిదేశయాయి తరువాత నిర్మలా సీతారామన్‌కే దక్కింది. 2019 నుంచి వరుసగా ఐదు సార్లు పూర్తి స్థాయి బడ్జెట్‌లను ప్రవేశ పెట్టిన విత్తు మంత్రి నిర్మలా సీతారామన్ ఆరవ సారి మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టి మురాజ్జిదేశాయ్‌తో సమంగా నిలిచారు. గతంలో ఐదు సార్లు వరుసగా ప్రవేశ పెట్టిన వారిలో యశ్వంత్ సిన్హా, పి చిందంబరం,అరుణ్‌జైట్లి, మన్‌మోన్‌సింగ్ ఉన్నారు.

**వేతన జీవులకు రిలీఫ్:**

కేంద్రం వేతన జీవులకు రిలీఫ్ నిచ్చింది.ఆదాయపు పన్ను విధానంలో కొత్త మార్గదర్శకాలను ప్రవేశ పెడుతోంది.స్టాండర్డు డిడెక్షన్ విధానం కింద గతంలో రూ.50 వేలు ఉండగా దానిని మరో రూ.25 వేల వరకు పెంచారు.దీంతో ఉద్యోగులకు మేలు జరుగతుందని భావిస్తున్నారు.అంటే రూ.2.50 లక్షలనుంచి రూ.3.25 వరకు పన్ను మినహాయింపు ఉంటుంది.కాగా, కొత్త పన్ను విధానంలో రూ.7 లక్షల వరకు పన్ను మినహా యింపు ఉంటుంది. అదే విధంగా కార్పోరేట్ సంస్థల ఆదాయంలో 30శాతం నుంచి 22 శాతానికి తగ్గిడం శుభ పరిణామమని అంటున్నారు. మొత్తం మీద అందరికీ ఆమోద యోగ్యంగా ఓట్ఆన్ బడ్జెట్ ను నిర్మలాసీతారామన్ ప్రవేశ పెట్టారు.

# ఒక సామాన్యుడిని గెలిపించడానికి నేను సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

నాలాంటి వారే ఇప్పుడున్న రాజకీయాలు వద్దనుకుని, ఒకసారి చేశాం ఇంకా చాల్లే అనుకునే తరుణంలో ముఖ్యమంత్రి ప్రోద్బలంతో డబ్బు ఒక్కటే ప్రామాణికం కాదని, ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాన్యులను ముందుకు తీసుకెళ్తున్నారు అన్నారు. ఒక సామాన్యుడు కూడా చట్టసభల్లోకి అడుగుపెట్టొచ్చని ఇది తార్కానమన్నారు. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు డబ్బులు పంచే విషసంస్కృతి తీసుకొచ్చారన్నారు. ఆ చరిత్రను తిరగరాస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాన్యుడైన చట్ట సభల్లోకి వెళ్లాలనీ రాజకీయాల్లో మార్పు రావాలని కోరారన్నారు. గురజాల వైసీపీ కౌన్సిలర్ పార్టీ స్పందిస్తూ జగన్మోహన్ రెడ్డి బొమ్మ పెట్టుకుని, పార్టీ నాయకుల కష్టంతో గెలిచిన కౌన్సిలర్ అని, పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని మందలించానని అన్నారు. పార్టీ నుండి ఒక్కరు పోతే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదిమందిని సృష్టిస్తామని తెలిపారు. కానీ పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారితే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. మాచర్ల నియోజకవర్గం లో ప్రతిపక్షాలపై దాడుల గురించి స్పందిస్తూ మాచర్ల నియోజకవర్గం లో 2009 నుండి వరుసగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గెలుపొందారన్నారు. ప్రతిపక్షాలపై దాడులు చేస్తే ప్రజలు ఎందుకు ఇన్నిసార్లు ఆదరిస్తారని ప్రశ్నించారు. పోలీసులను అడ్డం పెట్టుకొని దారులు చేయించాల్సిన అవసరం పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి లేదన్నారు. గురజాల నియోజవర్గంలో గత టిడిపి హయాంలో వైసీపీ నాయకుల పై అక్రమ కేసులు బనాయించారు. ఈ నాలుగున్నర ఏళ్లలో ఒక్క టిడిపి కార్యకర్తపై కూడా మేము కేసులు బనాయించలేదన్నారు. అభివృద్ధిలో పోటీ పడదామని నియోజకవర్గంలో టిడిపి హయాంలో అభివృద్ధి, వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి జరిగింది బహిరంగ చర్చకు రావాలన్నారు. ఐదు సంవత్సరాల్లో ఎటువంటి అభివృద్ధి పనులు చేశామో కరపత్రాల మీద లెక్కలతో ఇంటింటికి వెళ్లి వివరిస్తున్నామని, ప్రజలు కూడా ఆదరిస్తున్నారని తెలిపారు.







# మతసామరస్యానికి ప్రతీక.. కానుకమాత తిరునాళ్ల వేడుక

రెంటచింతల, మేజర్‌న్యూస్

మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే పండుగలు, వేడుకలు, తిరునాళ్లలో ఒకటిగా రెంటచింతల 'కానుకమాత' తిరునాళ్ల సంబరం ఎన్నో ఏళ్లుగా ప్రతిబింబి స్తోంది. 1850లో నిర్మితమైన కానుక మాత దేవాలయం ఎంతో ఘనచరిత్ర కలిగినది. 1752లో ఫ్రెంచ్ వారు గుంటూరు జిల్లాను ఇనాముగా తీసుకున్న నేపథ్యంలో రాయలసీమ ప్రాంతం నుంచి క్రైస్తవం పై అచంచల విశ్వాసం ఉన్న అనేకమంది జిల్లాలోని పలు ప్రాంతాలకు చేరుకున్నారు. స్వతహాగా ఫ్రెంచ్ వారు రోమన్ క్యాథలిక్ లు కావడం, రెంటచింతలకి సమీపంలోని తుమ్మకోటలో వారు సైనిక క్షేత్రం ఏర్పాటు చేసిన క్రమంలో రక్షణ కొరకు రెంటచింతలకు విశేషంగా వచ్చి క్రైస్తవులు స్థిరపడినారు. ఇక్కడే వారు స్థిర పడడానికి జీవనానికి అనుకూలంగా ఉండే ఇక్కడి సువిశాలమైన నల్ల రేగడి భూములు మరో కారణం. ఈ విధంగా ఈ ప్రాంతంలో క్రైస్తవ బీజవ్యాప్తి జరగటంతో, కానుక దేవాలయ నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. ఫాదర్ జోసెఫ్ గ్రాండ్ ఆధ్వర్యంలో నిర్మితమైన ఈ ఆలయంలో ప్రతి దినం ఉదయం, సాయంత్రం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించే వారు. అలా 1876 నుంచి 1884 వరకు ఇత్మెండ్ స్పైడర్, ఇగ్నీషియస్ గురువుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. 1926 నుంచి భారతీయ తెలు గు వారు ఏరువ శౌరి స్వాములవారు ప్రప్రథంగా ఆల యంలో పూజా కార్యక్ర మాలు చేపట్టారు. మోషే ధర్మ శాస్త్రము ననుసరించి తమ కుటుంబంలోని తొలి సంత తిని దేవునికి కానుకగా సమర్పించవలెనన్న నియమావ ళికి అనుగుణంగా మరియతల్లి తన తొలి బిడ్డ బాల యేసుని సీయోను ప్రవక్త ద్వారా ఆలయంలో దేవునికి కానుకగా సమర్పిం చినది. మహిమాన్వితమైన ఆ మరియ తల్లిని ఆదర్శంగా భావించే క్రైస్తవులు ఆమెను కానుక మాతగా ఆరాధిస్తూ దేవాలయంలో పూజా కార్యక్రమాలు చేపడుతున్నారు. నాటి నుంచి వేడుకగా ప్రతి ఏటా ఫిబ్రవరి 2వ తేదీన కానుకమాత తిరునాళ్ల సంబరం వైభవంగా జరుగు తోంది. కుల మతాల కతీత ంగా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు దేవాలయానికి వెళ్లి కొవ్వొత్తులు వెలిగించి మరియతల్లి పట్ల తమ అచంచల భక్తి విశ్వాసాన్ని చాటుకుంటు న్నారు. ఉదయం ఆలయంలో దివ్య బలి పూజా కార్యక్ర మాలు, ప్రత్యేక ఆరాధనలు, రాత్రి బాల యేసుతో కూడిన మరి యతల్లి ప్రతిమను తేరుపై గ్రామ వీధుల్లో బాణాసంచా కాల్పులు, మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగించి భక్తిప్రపత్తులతో వేడుకను జరుపుకుంటారు. వేడుకను చూసేందుకు బంధుగణం దూర ప్రాంతాల నుంచి తమ కుటుంబీకుల గృహాలకు విచ్చేసి సంబరంలో ఉత్సాహంగా పాల్గొంటారు.



## అట్టహాసంగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన మాజీ "కన్నా"

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కన్నా లక్ష్మీనారాయణ గురువారం అట్టహాసంగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. సత్తెనపల్లి రూరల్ మండలం, గుజ్జర్లపూడి గ్రామంలో "శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి" దేవాలయంలో "కన్నా" ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గుజ్జర్లపూడి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల మేనిఫెస్టో గురించి తెలియజేసి, సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. అంతేకాకుండా తెలుగుదేశం-జనసేన పార్టీల కూటమిని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శులు యేలినేడీ రామస్వామి, భీమినేని వందనా దేవి, రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర రావు, పూజల వెంకట కోటయ్య, మక్కపాటి రామచంద్ర రావు, ఆళ్ల సాంబయ్య, కోమటినేని శ్రీనివాసరావు, కంబాల వెంకటేశ్వర్లు, బుడగల సుబ్బారావు, కొండ, రాఘవ యాదవ్, కొటారు సంధ్య, రాంబో బుడే, దూద్ కే, సయ్యద్ మాబు, సంగీతరావు, కాంతారావు, ఇరు పార్టీ ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతుల కు అన్యాయం చేస్తున్న బొల్లా : జీవి

వినుకొండ, మేజర్‌న్యూస్

గ్రామాలలో చిచ్చుపెట్టి ఎమ్మెల్యే బాల బ్రహ్మనాయుడు తమాషా చూడటంతో పాటు రైతులకు అన్యాయం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నరసరావుపేట జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు జివి ఆంజనేయులు అన్నారు పట్టణంలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో రామలింగయ్య అనే రైతు 18 ఎకరాలు కౌలుకు తీసుకొని పంట వేసుకొని సాగు చేసుకుంటుండగా గ్రామంలోని వైసీపీ నాయకులను రెచ్చగొట్టి తన పొలంలో ఉన్న బోర్లను చెడగొట్టడంతో పాటు పంటలను నాశనం చేయించిన ఘనత బొల్లాదని రైతుల ఉసురు ఊరికే పోదన్నారు. బాధితుడు తాసిల్దార్ కు అసిస్టెంట్ కలెక్టర్ కు కలెక్టర్ తో సహా ఫిర్యాదు చేసి ఆర్డీవోకు విన్నవించుకోగా విచారణ చేపట్టిన అధికారులు పొలము రామలింగయ్య ఏదైనా అని నిర్ధారించినప్పటికీ పట్టించుకోకపో వడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రామలింగయ్య గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేయగా దిగి వచ్చిన అధికారులు విచారణ చేపట్టి అతని పొలం పై



న్యాయం చేయాలని సూచించినప్పటికీ పోలీసులు నేటికీ కేసు నమోదు చేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు .ఇంత తంతు స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు సారథ్యంలో జరుగుతుందని రైతులపై కక్ష సాధింపు మంచిది కాదని ఈ విషయాలను పలనాడు ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారన్నారు. పాస్ పుస్తకాలు రికార్డులలో గతంలో 80 సెంట్లుగా ఉన్న భూమి నేడు ఎకరం 20 సెంట్లు గా ఎలా మారిందని ,దీనిపై అధికారులను బెదిరించి, రికార్డులో ఎక్కించుకుంటే ,దానిపై విచారణ చేపట్టి బాధితుడికి న్యాయం చేయకపోగా, కొత్తగా నోటీసులు పంపిస్తున్నారని తెలిపిన ఆయన, బాధితులకు న్యాయం జరగకపోతే ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా ,పోలీస్ స్టేషన్ ముట్టడి కార్యక్రమాలు చేపట్టి న్యాయం చేస్తామని, రైతులకు ఎప్పుడు టీడీపి అండగా ఉంటుందని, చట్టప్రకారం చర్యలు తీసుకోనకపోతే ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. గుండ్లకమ ఇసుక, బెల్ట్ షాపుల్లో మద్యం అవినీతి, వియ్యం దోపిడీతోపాటు కోట్లకు పడగలెత్తిన బొల్లా బ్రహ్మనాయుడుని సాక్షదాయాలతో నిరూపించి రానున్న కాలంలో జైలుకి పంపిస్తా అన్నారు.

## అనిల్ కుమార్ యాదవ్ నువ్వు వద్దంటున్న పల్నాడు ప్రజలు

స్థానికంగా ఉన్న బీసీ నాయకులను పార్టీలో నుం చి వెళ్లగొట్టి, ఎక్కడో ఉన్న బీసీ నాయకులను నెల్లూరు నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఆంధ్ర ప్రదేశ్ దక్కిందని ఆయన అన్నారు, అక్కడ ఉన్న ప్రజలు ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్న సమయంలో తమకు ఏమి చేయలేదని, అందువల్లనే తనను మా ప్రాంతంలో వద్దు అంటే, వచ్చి నరసరావుపేటలో పోటీ చేయించడం ఎంతవరకు సమంజసం అని తెలిపిన ఆయన, పలనాడు ప్రాంతంలో బలమైన బీసీ నాయకులు లేరా అని ప్రశ్నిం చారు. వైసీపీకి కష్టపడిన బీసీ నాయకులను నెట్టివేసి అన్యాయం చేశారని పార్టీని నమ్ముకుని కష్టపడిన నాయకుల గొంతు కోసి ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలకు అన్యా యం చేసిన వైసీపీని, జగన్ ఇంటికి పంపిం చేందుకు పల నాడు ప్రజలు సిద్ధంగా ఉన్నార న్నారు. టిడిపి హయాంలో బీసీ కార్పొరేషన్ ద్వారా అనేక లోన్లు ఇప్పించి వారి ఆర్థిక అభివృ ద్ధికి కృషి చేయగా, వైసిపి వచ్చిన నాటి నుండి ఆ నిధుల ను పక్కదోవ పట్టించడంతో పాటు, ఒక్క బీసీకైనా లోన్ ఇవ్వారని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలపై 26 వేల కేసులు పెట్టించినందుకు తమకు ఓటు వేయాలా అని అడిగినా ఆయన, ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రశ్నించారు. పోలవరం అవినీతిలో తమకు వాటా ఇవ్వలేదని ఆనాడు మంత్రి పదవి నుండి తొలగించిన అనిల్ యాదవ్ ను నరసరావుపేట ఎంపీగా పోటీ చేయించి నంతమాత్రాన బీసీలు నమ్మే స్థితిలో లేరని, నెల్లూరులో చెత్తగా ఉన్న అనిల్ యాదవ్ నరసరావుపేటకు రాగానే బంగారం అవుతారని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 24 శాతం బీసీలకు సీట్లు ఇచ్చారని, దానిని చంద్రబాబు నాయుడు మరో 10 శాతం పెంచి 34 శాతంగా రిజర్వేషన్ కల్పిస్తే, జగన్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే 10 శాతం కట్ చేసి 24 శాతం చేసింది నిజం కాదా అని, దీని ద్వారా ఏపీలో నాయకులు 12 వేల పదవులు నష్టపోయారని ,ఆ విషయం ప్రజలందరికీ తెలిసినిసీ, దీనిపై మభ్యపెట్టే ప్రయత్నం చేస్తే ప్రజలు నమ్మరని తెలిపారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్ ,పెమ్మసాని నాగేశ్వరరావు, ఆయుఖాన్ గోవింద నాయక్ గుంటుపల్లి నాగేశ్వర రావు వై నాగేశ్వరరావు యాదవులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికలలో వైసిపి ప్రభంజనం: ఎమ్మెల్యే బొల్లా



వినుకొండ మేజర్‌న్యూస్

నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా అనిల్ కుమార్‌యాదవ్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నియమించడంపై పార్ల మెంటరీ నియోజకవర్గ అభ్యర్థులు అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారని స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు అన్నారు. వినుకొండ పట్టణం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని కరివేపాకుల తీసివేసారని, ఏనాడైనా బీసీలకు ప్రాధాన్యతనిస్తూ ఎంపీ ఎమ్మెల్యే సీట్లతో పాటు మంత్రి పదవులు ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చారా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో నరసరావుపేట పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలను వైసిపి కైవసం చేసుకోబోతుందని జోష్యం చెప్పిన ఆయన టిడిపి కనుమరుగవడం ఖాయం అన్నారు. 40 వేల మెజారిటీతో స్థానికంగా ఎమ్మెల్యేగా బొల్లా బ్రహ్మ నాయుడు 2 లక్షల ఓట్ల మెజారిటీతో ఎంపీగా అనిల్ కుమార్ యాదవులు ప్రమాణ స్వీకారం చేస్తామని తెలిపారు. వైసిపిపాలనలో ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి సారధ్యంలో సంక్షేమ ఫలాలు అందనీ కుటుంబాలు లేవని ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలకు వైసీపీ పాలన లో పెద్దపెట్టవేస్తున్నారు. రాష్ట్ర మొత్తం గా 25 మంత్రి పదవులు ఉంటే అందులో 17 మంత్రి పదవులు ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా చేసిన జీవి ఆంజనేయులు నియోజకవర్గంలో ఏమి చేయలేదని మీరు చెట్టు మట్టి జన్మభూమి కమిటీల పేరుతో దోచుకున్నారని ధయ్య బట్టారు. గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఆర్బికే కేంద్రాలు సచివాలయాలు హెల్త్ సెంటర్లుతోపాటు పొందకుండా ఆస్పత్రి బ్రిడ్జిలు వంటి అనేక కార్యక్ర మాలు అందిస్తున్న ఘనత వైసీపీ ప్రభుత్వంలో జగన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేగా చేశానని అందుకు ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ షకీలా దస్తగిరి, వెంకట్రావు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# కొండ కావూరులో ఫెర్టి లైజర్ షాపులో విజిలెన్స్ తనిఖీలు

## రూ.4.45లక్షలు ఫర్టిలైజర్స్ నిలిపివేత



నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కొండకా వూరులో ఫర్టిలైజర్ షాపులపై గురు వారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. వ్యవసాయ శాఖ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా, రికార్డ్స్‌లో లేని ఫెర్టిలైజర్స్ అమ్ముచు న్నారని విశ్వసనీయ సమాచారంతో దాడులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్ వారి ఆదేశముల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ ఎస్.పి. కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులు నరసరావు పేట వ్యవసాయ సిబ్బంది తో కలసి కొండకావూరులోని శ్రీ రామకృష్ణ ఎంటర్ ప్రైజెస్ & పెస్టి సైడ్స్ షాపులో "ం" ఫార్మ్ తనిఖీ చేశారు. రెండు కంపెనీలకు చెందిన ఎరువుల స్టాక్ లు లైసెన్స్‌లో ఇంక్లూడ్ కానట్లు కనుగొ న్నారు.

షాపులోని రూ. 4,45,000/- విలువ గలిగిన 20ఎంటిఎస్ ఫెర్టిలైజర్స్ అమ్మకాలను సీజ్ చేశారు. ఈ తనిఖీ లలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ వ్యవసాయ అధికారి కె.రమణ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రామచంద్రయ్య సిబ్బంది పాల్గొన్నారు.



# కష్టపడిన ప్రతి కార్యకర్తకీ త్వరలోనే తప్పక గుర్తింపు: ప్రత్తిపాటి

## చిలకలూరిపేట పట్టణ టీడీపీ అధ్యక్షుడిగా పఠాన్ సమద్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శిగా మద్దు మాల రవి

చిలకలూరిపేట మేజర్ న్యూస్

చావోరేవో లాంటి ఎన్నికలకు ఎంతో దూరం లేని తరుణంలో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్య కర్తకు తప్పకుండా త్వరలోనే తగిన గుర్తింపు ఉంటుందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. ప్రతి కార్యకర్త శ్రమను తప్పక గుర్తు పెట్టుకుం టానని ఇప్పటికే అధినేత చంద్రబాబు కూడా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. చిలకలూరిపేట పట్టణ టీడీపీ అధ్యక్షుడిగా పఠాన్‌సమద్‌ఖాన్, ప్రధానకార్యదర్శిగా మద్దుమాల రవి నియమి తులయ్యారు. ఈ మేరకు బుధ వారం జరిగిన పార్టీ సమావేశంలో ఇరువురి పేర్లను అధికారికంగా ప్రకటిం చారు. నూతనంగా ఎంపి కైన సమద్ ఖాన్, రవిని ప్రత్తిపాటి పుల్లారావు, తెదేపా నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ పార్టీ బలోపేతంతో పాటు రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. తెదేపా శ్రేణులను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు.

# బాలశౌరిని కలిసిన జనసేన నాయకులు



గురజాల, మేజర్‌న్యూస్

మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఈనెల 4న జనసేన పార్టీలో చేరుతున్న సందర్భంగా గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కటకం అంకారావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పల్నాటి రాజకీయాల గురించి వారు చర్చించుకున్నారు.

అనంతరం దుశాలువాలతో సత్కరించి, శ్రీపాత పాటమ్మ అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. బాల శౌరిని కలిసిన వారిలో జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల కాశీం సైదా, ప్రోగ్రాం కమిటీ సభ్యుడు సలీం, పెద్దకూరిమి కిరణ్ కుమార్, పసుమర్తి మని, ప్రసాద్, అజీస్, వంశి, మధిన, వీరేశ్వరావు, స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీ విశ్వనాథం ఉన్నారు.

# ఎంపిడిఓగా వై.శ్రీనివాసరావు



యడ్లపాడు, మేజర్‌న్యూస్

మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా వై.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం నుండి బదిలీపై యడ్లపాడు విచ్చేసిన శ్రీనివాస రావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీలు కారణంగా మండలంలో పని చేస్తున్న వై.హనుమరెడ్డి ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు.

# ఉచిత టైలరింగ్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

నరసరావుపేట మేజర్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యములో రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజక వర్గంలో ఒక స్కిల్ హబ్ ను ఏర్పాటు చేసి వాటి ద్వారా నిరుద్యోగ యువతి యువకులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి కల్పించవడు తుందని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కొండా సంజీవరావు గురువారం తెలిపారు. పల్నాడు జిల్లా పరిధిలో వున్నా నిరోద్యోగ యువత ఈ అవ కాశం సద్వినియోగపర్చుకోవాలిచిందిగా కోరారు. అందులో భాగంగా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ట్రైనింగ్ సెంటర్ నందు టైలరింగ్ కోర్సుపై మహిళలకు 5వ తరగతి ఆపైన అర్హత కల్గిన అభ్యర్థులకు 60రోజులు పాటు ఉచిత శిక్షణ కల్పించడం జరుగుతుంది ఆసక్తిగల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని మరియు కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు ఎన్ఎస్డిసి మరియు ఏపీ ఎస్ ఎస్ డి సి నుండి సర్టిఫికెట్ అందించబడతాయి తెలిపారు.

టైలరింగ్ కోర్సు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ మీ ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్ కాపీని తీసుకుని ఎన్ఎసి కాలనీ, లింగంగుంట్ల, లోని-ఎన్ ఎ సి ట్రైనింగ్ సెంటర్ నందు సంప్రదించాలని తెలిపారు. నరసరావుపేట మరియు పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి ఆసక్తిగల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచు కోగలరు.

మరిన్ని వివరాలకు వీరాంజనేయులు 9160200632 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# అక్క చెల్లెమ్మల ఆర్థికాభివృద్ధికి జగన్మోహన్‌రెడ్డి కృషి: ఎమ్మెల్యే




మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

అక్క చెల్లెమ్మల ఆర్థికాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి అన్నారు. మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో వై.యస్.ఆర్ ఆసరా నాలుగో విడత చెక్కులు పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు అన్నివిధాల అండగా నిలుస్తూ, వారి ఆర్థిక సంక్షేమానికి పాటుపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టిన మొదటి రోజు నుంచే రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సంక్షేమ కార్యక్రమాలు 100% అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని, ఇచ్చిన హామీలను కాక ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రిని చేయడానికి రాష్ట్ర ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మాచర్ల నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా పెద్ద కొడుకులా ఆదుకుంటా నని, వై.యస్.ఆర్.సి.పి ప్రభుత్వం సాగిస్తున్న సంక్షేమ పాలన, మహిళలకు చేసిన మేలును ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. వై.యస్.ఆర్ ఆసరా 4వ విడత మాచర్ల పట్టణం పరిధిలోని 684 సంఘాలకు రు.7,86,15,318 కోట్లు జమ చేసినట్లు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమానికి పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమా ర్కొండారెడ్డి అధ్యక్షత వహించారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బోయ రఘు రామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరు నరసింహారావు, మాజీ చైర్మన్లు తురక కిషోర్, కామనబోయిన కోటయ్య, జలీల్, కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు, పోలా శ్రీనివాసరావు, గట్ల అరుణ కోటిరెడ్డి, మేకపోతుల రామాంజిరెడ్డి, సాహిన్, మున్సిపల్ కమిషనర్ వెంకట దాసు, మెప్మా అధికారులు సుబ్బారావు, రాజశేఖర్, అంజలి, ఆర్పీలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు ఆహ్వానం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్
పట్టణంలోని శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ అప్లికే షన్స్ మరియు కామర్స్ లో ఇన్ కంటాక్స్ బోధించుటకు అతిథి అధ్యాపకులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జె లక్ష్మీకుమారి తెలియజేశారు. సరైన అర్హత కలిగిన వారిని ఫిబ్రవరి 5 వ తేదీన సర్టిఫికెట్స్ తో సహా కళాశాలలో ఇంటర్వ్యూ కి హాజరు కావాలని అన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించవలసిందిగా ఆమె కోరారు.

## కమిషనర్‌కు శుభాకాంక్షలు



మాచర్ల, మేజర్‌న్యూస్
మాచర్ల మున్సిపల్ కమిషనర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన వెంకటదాసుకు ఏపియూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గం అధ్యక్షుడు కొత్తమాసు శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గురువారం మున్సిపల్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ను శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కరిముల్లా, కోశాధికారి బి. రామచంద్రారెడ్డి, కమిటీ సభ్యులు మాచర్ల డానియేలు, బొట్ల శ్రీనివాసరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, సంజయ్, ఉదయ్ కిరణ్, వెంకీ తదితరులు ఉన్నారు.

## జయహో బిసి కార్యక్రమం విజయవంతం చేద్దాం



నరసరావుపేట మేజర్ న్యూస్
ఈనెల 4వ తేదీన నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరగబోయే "జయహో బీసీ" కార్యక్రమం ఏర్పాటు పై రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్ ఆధ్వర్యంలో గురువారం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూనియోజకవర్గంలో జరగబోయే "జయహో బీసీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రతి బీసీ బిడ్డ వచ్చే విధంగా నాయకులు చొరవ తీసుకోవాలన్నారు.తెలుగుదేశం పార్టీతోనే బీసీల రాజకీయ భవితవ్యమని బీసీలకు రాజకీయ పదవులు కట్టబెట్టింది అన్న నందమూరి తారకరామారావు అని గుర్తు చేశారు.నరసరావుపేట గడ్డ పై బీసీ బిడ్డ మీ అరవింద బాబు గెలుపునకు "జయహో బీసీ" నుంచి సమర శంఖారావం పూరించాలని ఈ సమర శంఖారావంలో ప్రతి బీసీ బిడ్డను భాగస్వామ్యం చేయాలన్నారు.నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని నారా చంద్రబాబు నాయుడు బీసీల పై పెట్టుకున్న నమ్మకాన్ని మన బీసీలమంతా నిలబెట్టుకోవాలన్నారు."జయహో బీసీ" కార్యక్రమానికి హాజరయ్యే బీసీ బిడ్డలను చూసి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గుండెల్లో ఓటమి భయాన్ని పుట్టించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్,కడియం కోటి సుబ్బారావు,తిరుమలకొండ నరసింహారావు,పుచ్చకాయల బసవేశ్వరరావు,కొలిపాక చంద్రశేఖర్,మంజుల ఆంజనేయులు,దమ్మాటి మల్లిఖార్జున,కొలికొండ కొండలు,దాసరి నరసింహారావు,మడకా ప్రసాద్,కొర్నెపాటి సంజీవరావు,సాంబశివరాజు,దుర్గా గణేష్,కొక్కెర గంగాధర్ యాదవ్,తిరుమల కొండ గురవయ్య,తురకా ఆంజనేయులు,కుంచాల బాజీ,నాగరాజు,కుంచాల అంకాలు,వక్కలగడ్డ విష్ణు,పల్లపు బ్రహ్మయ్య,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్లో నిద్రపోవలంటే భయమేస్తోందన్న చిన్నారులు

- బీసీ బాలికల హాస్టల్లో కనిపించని విద్యార్థులు.....లెక్కల్లో ఫుల్...హాస్టల్లో బాలికలు నిల్
- చాలి చాలని భోజనం నీళ్ల చారు మాత్రమే వడ్డిస్తున్నారని ఆవేదన చెందుతున్న చిన్నారులు




మాచవరం, మేజర్‌న్యూస్
పల్నాడు జిల్లా మాచవరం బాలికల హాస్టల్ వార్డెన్ దోపిడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల కోసం నాడు నేడు కార్యక్రమాలు తీసుకురావడం జరిగిందని ఒక పక్క చెబుతుంటే మరో పక్క కొందరు హాస్టల్ వార్డెన్లు చదువుకునే విద్యార్థులను వేధించి సరైన తిండి పెట్టకుండా దోచుకునే పరిస్థితి ఏర్పడింది ముఖ్యంగా మాచవరంలోని బీసీ బాలికల హాస్టల్ లెక్కల్లో సుమారు 60 మంది ఉండగా హాస్టళ్లలో 25 మంది మాత్రమే విద్యార్థులు ఉన్మారు.పిల్లలకు వార్డెన్ సరిగ్గా భోజనం పెట్టడం లేదని,లైట్లు సరిగ్గా లేవని, తినడానికి చిక్కీలు ఇవ్వకుండా పడేస్తున్నా రని, వాటర్ ట్యాన్కును శుభ్రం చేయకపోవడంతో నీళ్ళల్లో పాచి వస్తుందని,ముఖ్యంగా డోర్లాకి గడి వేసుకొలేని విలులేకపోవడంతో రాత్రి పండుకో వలంటే భయమేస్తుందిని,స్టడీ ఓవర్ నిర్వహించకుండా ఉండడం లాంటి కారణాలతో చదువుపై దృష్టి సారించలేక పోతున్నామని చిన్నారులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు సరైన భోజనం అందించాలన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఆయిల్ బంక్ ప్రారంభం



నరసరావుపేట, మేజర్‌న్యూస్
పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ ఫీలింగ్స్ స్టేషన్ సేవలను ప్రభుత్వ అధికారులు సిబ్బంది మరియు ప్రజలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పథంలో నడిపేలా చూడాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతెటి కోరారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రెవెన్యూ ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ ఫిల్లింగ్ స్టేషన్ ద్వారా నెలకు 80,000 వంతున లీజు అమౌంట్ వస్తుందని అదేవిధంగా 6 లక్షలు రూపాయలు పైన ఆదాయం లభించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖర్చులకు మౌలిక వసతులు ఏర్పాటుకు ప్రభుత్వ కార్యకలాపాల జరుపుటకు బడ్జెట్ పై ఆధారపడకుండా స్వయంగా ఏర్పాటు చేసుకున్న నిధులతో ఆత్మస్తై ర్యంతో నిర్వహించుకు నేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. సాధా రణంగా కార్పొరేషన్ లో మున్సిపల్ కార్యాలయం పరిధిలో పెట్రోల్ బంకులు ఉంటాయని, అయితే తను సీతంపేటలో పనిచేసేటప్పుడు అక్కడ ఐటీడీఏ తరపున ఫీలింగ్ స్టేషన్ ఏర్పాటుచేసి నిధులు సమకూర్చడం జరిగిందన్నారు. నూతన జిల్లాగా ఏర్పడిన పలనాడు జిల్లాలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి ప్రతిపాదన పంపించి 32 ఎకరాలు మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. మంజూరైన స్థలంలో రెవెన్యూ సొసైటీ సహాయం తో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. సిబ్బంది నియామకంతో పాటు పూర్తి నియంత్రణ బాధ్యత జిల్లా రెవెన్యూ అధికారి వారి వద్ద ఉంటాయన్నారు. ఇదే కాకుండా మాచర్ల మరి యు సావల్యా పురంలో కూడా పెట్రోల్ బం కులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగింది అన్నా రు. అంతేకాకుండా స్వయంగా నిధులు సమకూ ర్చుకునే విధంగా స్థానిక నరసరావుపేట లోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం ప్రాంగణం లో షాపులు ఏర్పాటుకు రెవెన్యూ సొసైటీ తరఫున చర్యలు తీసుకోవడం జరిగిందని ,షాపుల అద్దేలతో రెవిన్యూ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రెవెన్యూ ఫీలింగ్ స్టేషన్ ఏర్పాటు లో జిల్లా రెవెన్యూ అధికారి కృషి అభినంద నీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమం లో జాయి ంట్ కలెక్టర్ ఏ .శ్యాం ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు శ్రీరామ్ అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న దేసు వేదాన్ష్

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
అసాధారణ ప్రతిభతో పట్టణానికి చెందిన బుడతడు (రెండు సంవత్సరాల రెండు నెలలు వయసు కలిగిన) దేసు వేదాన్ష్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నాడు. సత్తెనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ బం గారు వ్యాపారి దేసు శేఖర్ మనుమడు అయిన వేదాన్ష్ ఐబిఆర్ అచీవర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా 20 జంతువులు,12 పం డ్లు , 15 శరీర అవయవాలు ,12 మంచి అలవాట్లు,27 మంది స్వాత ంత్ర్య సమరయోధుల పేర్లు,30 నివాస గృహాల వినియోగ వస్తువులు, ఆంగ్ల అక్షర మాలిక, 25 రకాల చర్యలను నిర్దేశిత సమయంలో పూర్తి చేసి, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నాడు. ఈ సం దర్భంగా




పట్టణానికి చెందిన ప్రముఖులు వేదాన్ష్‌కు అభినందనలు తెలి యజేశారు.

## నరసరావుపేట ఎంపీ గా అనిల్ కుమార్ యాదవ్ ని గెలిపించుకుందాం: ఎమ్మెల్యే గోపిరెడ్డి




నరసరావుపేట, మేజర్‌న్యూస్
కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా బీసీ నాయకుడైన డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థిగా నెల్లూరు వాసులు రావడం ఆనందాయక మని అన్నారు గతంలో మేకపాటి రాజమోహన్ రెడ్డి , నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి నరసరావుపేట పార్లమెంట్లో పోటీ చేసి గెలుపొందారని అని అన్నారు. ఒక బీసీ నాయకులను పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించటం చాలా సంతోషకరమని అన్నారు. ఏ పార్టీ చేయలేని విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి నా ఎస్సీ, నా ఎస్టి, నా బిసి, నా మైనార్టీ అంటూ ప్రతి కులాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ నెల 5వ తారీఖు నుండి అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని తరువాత అనిల్ కుమార్ యాదవ్ ను నరసరావుపేట నియోజకవర్గానికి వస్తారని అప్పుడు కులమతాలకు అతీతంగా ఘనంగా స్వాగతం పలుకుదామని తెలిపారు. అనిల్ కుమార్ యాదవ్ ని గెలిపించుకోవాలని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.. చంద్రబాబు నాయుడు ప్రతి కులాన్ని, ప్రతి మతాన్ని మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నాడు గానీ ఎక్కడ అభివృద్ధి చేయలేదని అన్నారు జగన్మోహన్ రెడ్డి గారు ఒక మార్గదర్శకులుగా వెళున్నారని సామాజిక న్యాయం చూపిస్తున్నారని అన్నారు..ప్రతి వ్యక్తి ఆలోచించాలని ప్రతి సంక్షేమం ప్రతి గడపకు ఇస్తున్నారని సంక్షేమలోనూ అభివృద్ధిలోనూ జగన్ ముందు ఉంటారని అన్నారు. నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థిగా బిసి అయిన అనిల్ కుమార్ యాదవ్ ను అందరం స్వాగతిచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహితం అమలు కావటం లేదు...!

గత ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బహిరంగ వేదికపై ఈ విధంగా ప్రకటించారు. రాబోయే మూడు నెలల్లో మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని మారుస్తాను, ఈ మేరకు పోలీసులు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో(ఎస్ ఈ బి ) లకు ఆదేశాలు ఇచ్చాం అని అన్నారు. కానీ పల్నాడు జిల్లాలో గంజాయి, గుట్కా వంటి మాదకద్రవ్యాల వినియోగం ఆపలేకపోయారు .

## పల్నాడు జిల్లాలో జోరుగా గంజాయి వినియోగం
## అధికార పార్టీ నాయకుల కనుసన్నలలో బ్లాక్ మార్కెట్ -పట్టించుకోని అధికార్లు



నరసరావుపేట మేజర్ న్యూస్

మాట తప్పం, మడమ తిప్పం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తరచూ ఉచ్చరించే పదాలివి. వినటానికి చాలా బాగున్నాయి. కానీ ఆచరణ చాలా కష్టం. మాదకద్రవ్య రహితర రాష్ట్రంగా మూడు నెలల్లో ఏపీ ని నిలపాలని ముఖ్యమంత్రి భావించారు.గత ఏడాది లో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పది నెలలు గడిచిన ఎక్కడ ఈ మేరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దీనికి సంబంధించి అసలు చట్టం పూర్వపరాలను ఒకసారి పరిశీలిస్తే 1985 నార్కోటిక్ అండ్ సైక్రో ట్రోపిక్ సబ్ స్టాన్సెస్ట్ యాక్ట్ ను (ఎన్ డి పి ఎస్ ) చట్టం చేసి ఇప్పటికి 37 సంవత్సరాలు అయింది. ఈ చట్టాన్ని 1988లో ఒకసారి, 2001లో ఒకసారి, 2014లో మరోసారి సవరణ చేశారు. ఈ చట్టం ప్రకారం మాదకద్రవ్యాలు తయారుచేసిన, విక్రయించిన, వినియోగించిన కఠిన శిక్షలు అమల్లో ఉన్నాయి. కానీ ఆచరణలో ఎక్కడ ఈ చట్టం అమల్లో లేదు. గంజాయి, నల్లమందు, చెరస్ , కొకైన్ ను వంటి వినియెగం విచ్చలవిడిగా జరుగుతుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గత సంవత్సరం అనేక కేసులు నమోదయ్యాయి. సాధారణంగా పోలీసులు, సెబ్ అధికారులు గల్లీల్లో వినియోగించేవాళ్ళని, విక్రయించే వాళ్ళను పట్టుకొని కేసులు నమోదు చేసి అంతటితో వదిలేస్తు ఉంటారు. ఇన్వెస్టిగేషన్ను వదిలేస్తున్నారు. దాంతో మళ్లీ మళ్లీ అదే విధంగా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయి. జిల్లాలో ఏదో ప్రాంతంలో నిత్యం గంజాయిని అక్రమ రవాణా దారులను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా విక్రయాలు ఆగడం లేదు. పాడేరు, నర్సీపట్నం తదితర ప్రాంతాల నుంచి భారీగా గంజాయి జిల్లాకు తరళి వస్తుంది. ఇటీవల కాలంలో లిక్విడ్ గంజాయి విక్రయాలూ పెరిగాయి.

**- పల్నాడు జిల్లాలో**

పల్నాడు జిల్లాల్లో నిత్యం పోలీసు అధికారులు తనిఖీలు చేస్తున్నారు. గంజాయి విక్రయాలు ఎక్కువగా కళాశాల యువకులకు విక్రయిస్తున్నట్టు పోలీసు అధికారులు గుర్తించారు. అయినా నియంత్రించలేకపోతున్నారు. అక్రమ రవాణా నిత్యకృత్యమైంది. అధికార పార్టీ నాయకుల అండదండలతో విచ్చలవిడిగా గంజాయి వ్యాపారం జరుగుతుందని ప్రతిపక్షం అంటుంది. స్థానిక ఎమ్మెల్యే అండదండలతో నరసరావుపేట ఎంపీపీ భర్త గంజాయి బ్లాక్ మార్కెట్ చేస్తున్నారని డాక్టర్ చదలవాడ అరవింద బాబు విలేకరుల సమావేశం లో అనేక సార్లు విమర్శలు చేసారు.

**-కళాశాల విద్యార్థుల వినియోగం పెరిగింది**

నరసరావుపేట ఇంజనీరింగ్ కు కేంద్రంగా గుర్తింపు ఉంది. ఇక్కడ పలు ఇంజనీరింగ్ కళాశాలలు,డీమ్డ్ యూనివర్సిటీ ఉంది. ఆ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు గంజాయికి బానిసలుగా మారారని తెలియ వస్తుంది. కళాశాల విద్యార్థులతో పాటు 18 ఏళ్లనుంచి 35 ఏళ్ల మధ్య కలిగిన యువత గంజాయికి బానిసలు అవుతున్నారు. విక్రయ దారులు కూడా పెరిగారు. పోలీసులు నిఘా ఎంతున్నా వివిధ మార్గాల్లో స్మగ్లింగ్ జరిగిపోతోంది. విశాఖపట్నం రూరల్ ప్రాంతం నుంచి గుంటూరు మీదుగా వివిధ రాష్ట్రాలకు, జిల్లాకు కూడా తరలిపోతోంది . ప్రధానంగా గుంటూరు పరిసర ప్రాంతాల్లో ఈ స్మగ్లర్లు ఎక్కువగా ఉంటున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం రాబట్టుకునేందుకు కొంత మంది గంజాయి విక్రయాలను ప్రధాన అదాయ వనరులుగా మార్చుకుంటున్నారు. పోలీసులకు పట్టుబడుతున్న వారంతా చిన్న వ్యాపారులేనని, అసలు స్మగ్మర్లు పోలీసులకు చిక్కడం లేదనే వాదనలు విన్పిస్తున్నాయి. తీగ లాగితే డొంక కదిలే అవకాశం ఉంది. కానీ అధికాలు తీగల వద్దే ఆగిపోతున్నారని ప్రజాసంఘాలు అంటున్నాయి.

## ఎమ్మెల్యే కాసు సమక్షంలో వైసీపీలోకి చేరికలు



పిడుగురాళ్ల రూరల్ మేజర్న్యూస్

పట్టణ ఆర్యవైశ్యులు కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేవరశెట్టి పూర్ణచంద్రరావు, కిరాణా మార్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భవిరిశెట్టి మల్లి ఖార్జున రావు,రెడీమేడ్ డ్రెస్సెస్ అసోసియేషన్ కోశాధికారి గుడివాడ సురేష్ కుమార్,ఆర్యవైశ్య నాయకులు ఉడతా శ్రీనివాసరావు,ఉడతా సుబ్బలక్ష్మి,గుండా గంగాధర్, గుండా శిరీషకి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## వృత్తి విద్యా కోర్సులు అభ్యసిస్తే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి: ప్రిన్సిపల్ బాలస్వామి

మాచర్ల, మేజర్న్యూస్:

వృత్తి విద్య కోర్సులు అభ్యసించిన వారికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని దుర్గి ఏ పి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పి.బాలస్వామి అన్నారు. విద్యార్థులతో కలసి పాఠశాల సిబ్బంది క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా మాచర్ల లో గల జనతా గ్యారేజ్ ను గురువారం నలభై నాలుగు మంది విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలస్వామి మాట్లాడుతూ ఈ విధంగా విద్యార్థులు గ్యారేజ్ లను సందర్శించడం ద్వారా విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో పాటు మోటార్ టెక్నాలాజిని ఎలా వినియోగించుకోవాలో భవిష్యత్లో ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కోర్స్ లు అభ్యసిస్తే త్వరగా వివిధ ఉద్యోగాలలో స్థిరపడవచ్చని భవిష్యత్లో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ప్రిన్సిపాల్ బాలస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.రాజు,పి. ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పై పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాకి శంఖుస్థాపన

చిలకలూరిపేట మేజర్ న్యూస్:

మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రూ.6కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 30 పడకల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర శంకుస్థాపన కార్యక్రమం గురువారం జరిగింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామంత్రి విడదల రజిని, నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్పార్టీ సమన్వయకర్త మల్లెల రాజేష్నాయుడు పాల్గొన్నారు. ముందుగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన వారు శంఖుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ విద్య, వైద్య రంగంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ముఖ్యమంత్రి జగనన్న సారథ్యంలో ఏపీలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందన్నారు. నాడు-నేడు నిధులతో ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణ, నూతన ఆసుపత్రుల నిర్మాణం, వైద్య కళాశాలల నిర్మాణం, ఆరోగ్య సురక్ష క్యాంపులు, ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఇంటింటికీ వైద్యులు వచ్చి పరీక్షించే విధానం తదితర సేవలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నేడు కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు



అందుతున్నాయని ఆమె అన్నారు.

తదనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్నాయుడు మాట్లా డుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ముఖ్యంగా పేదలకు ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన, మెరుగైన ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అనారోగ్య కారణంగా ఏ పేదవాడు అప్పుల కావొద్దని.. సంక్షేమం.. అభివృద్ధితోపాటు పేదలందరూ ఆరోగ్యంగా జీవించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. చిలకలూరిపేట పట్టణంలో ఇటీవల 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించు కోవడం జరిగింద న్నారు. నేడు చిరుమామిళ్లలో 30 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన జరుపు కోవడం శుభపరిణా మ మన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా సమీప గ్రామాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్, జడ్పీటీసీ సభ్యులు కాట్రగడ్డ మస్తాన్రావు, గ్రామ సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మి, సింగారెడ్డి కోటిరెడ్డి, ఉపసర్పంచ్ మేకల హనుమాయమ్మ, ఎంపీటీసీ సభ్యులు యామర్తి సునీత, నాదెండ్ల సొసైటీ అధ్యక్షులు కురుకుంట్ల వెంకటరెడ్డి, గద్దె కోటేశ్వరరావు, అల్లడి రవికుమార్, జెట్టి లక్ష్మీనారాయణ, కోయల మూడి సాంబశివరావు, కాట్రగడ్డ రామకృష్ణ, బత్తుల సీతారామిరెడ్డి, వీరాస్వామి, పంగులూరి వెంగళరాయుడు, మునిసిపల్ వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, కౌన్సిలర్ తులం సుధాకర్, మానుకొండ శేషిరెడ్డి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ జిల్లా మెంబర్ మైలా రాజేష్, వైయస్సార్సీపీ యడ్లపాడు మండల అధ్యక్షులు ఘంటా శంకర్, మారుబోయివన నాగరాజు, తాళ్ళ అంజిరెడ్డి,గుంజి రవి, వేముల బాలరాజు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా కోర్సులతో ఉపాధి

వినుకొండ మేజర్న్యూస్:

వృత్తి విద్య కోర్సుల ఆభ్యాసంతో భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు అందిపుచ్చు కోవచ్చని ప్రభుత్వ బాలికల హై స్కూల్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి తెలిపారు. వినుకొండ పట్టణం లోని ఒకటవ వార్డు బాలికల హై స్కూల్ లో 9,10వ తరగతుల విద్యార్థినిలకు టెక్సటైల్స్ పై ఒకేషనల్ ట్రైనర్ శివపార్వతి అధ్వర్యంలో యాంత్రికంగా పనిచేసే పనిముట్ల గురించి అవగాహన కల్పించారు. అందులో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వృత్తి విద్యా కోర్సులు ఉపాధికి ఉపయోగకరంగా ఉంటాయని భవిష్యత్తులో టైలరింగ్



ఎంబ్రాయిడరీ బాలికలకు ఉపయోగకరంగా ఉంటుందని సూచించిన ఆమె ప్రతి ఒక్కరు శ్రద్ధతో వృత్తి ఉపాధి విద్యార్థులలో నైపుణ్యత సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆమె కోరారు.





## ఆసరా చెక్కుల పంపిణీ, పలు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే కాసు

పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్

మండలంలోని జానపాడు గ్రామంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఎస్సీ కాలనీలో జెజెఎం ఇంటి వద్ద నుండి ఇంటికి మంచినీటి కనెక్షన్లు శంకుస్థాపన, సిమెంట్ రోడ్లు ప్రారంభోత్సవం అనంతరం ఎస్సీ కాలనీ స్కూల్ నందు వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని డ్వాక్రా అక్క, చెల్లెమలకు ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని నాయుళ్ళ గడ్డ మండపం సెంటర్ వద్ద వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ అనంతరం సిమెంట్ రోడ్లు ప్రారంభోత్సవం మరియు జానపాడు నుండి గుత్తికొండ బిటి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ,మండల వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనిల్‌కుమార్ ఎంపిక చారిత్రాత్మక నిర్ణయం

**బడుగుల సాధికారత నినాదం కాదు..జగన్ విధానం - లావు పార్టీని వీడి వెళ్ళటం దుర్మార్గం**

**ఇలాంటి నిర్ణయాలు సరైనవి కావని.. వైసీపీ క్యాడర్ అర్థం చేసుకోవాలి-మంత్రి అంబటి రాంబాబు**

**బీసీలందరూ ఐక్యంగా అనిల్ కుమార్‌యాదవ్‌ను గెలిపించుకోవాలి - గుంటూరు ఏఎంసి చైర్మన్ నిమ్మకాయల**

సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: బడుగు, బలహీనవర్గాల రాజకీయ సాధికారత నినాదం కాదు... విధానమని నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థిగా డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ ను ఎంపిక చేసి జగన్ నిరూపించారని, అనిల్ కుమార్ ఎంపిక చారిత్రాత్మకమని రాష్ట్ర జలవనురుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. గురువారం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ఎందరో ప్రముఖులు చరిత్ర కలిగిన నరసరావుపేట పార్లమెంటుకు పోటీ చేశారని, అలాంటి స్థానాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిసి వర్గానికిబ్ కేటాయించడం ఆయా వర్గాలలో నూతన ఉత్సాహాన్ని నింపటమేనన్నారు. అనిల్ నాకంటే ముందు జలవనరుల శాఖను సమర్ధవంతంగా నిర్వహించారని, సత్తా, ధైర్యం కలిగి జగన్‌కు విశ్వాస పాత్రుడన్నారు. నెల్లూరులో రెండు సార్లు శాసనసభ్యునిగా గెలుపొంది యువకులలో అత్యంత క్రేజ్ కలిగిన వాడన్నారు. నరసరావుపేట పార్లమెంట్లో బీసీ సామాజిక వర్గం అంతా అనిల్ ను స్వాగతించి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. బడుగు వర్గాలు బ్యాక్ వార్డ్ క్యాస్ట్ కాదని బ్యాక్ బోనని ఆచరణలో పెట్టిన జగనన్నకు మీరందరూ సహకరించాలని సూచించారు.

వైయస్సార్సీపి నరసరావుపేట పార్లమెంటు సభ్యులుగా పనిచేసిన లావు శ్రీకృష్ణదేవరాయలకు పార్టీకి టికెట్ ఇవ్వనన్నారని ప్రచారం జరుగుతోందని మీ సరైనది కాదన్నారు. నరసరావుపేట స్థానాన్ని బీసీలకు కేటాయించాలనుకుంటున్నానని లావు శ్రీకృష్ణదేవరాయలకు జగన్మోహన్ రెడ్డి స్పష్టంగా వివరించి గుంటూరుకు పార్లమెంటుకు పోటీ చేయండి గెలుస్తారని స్పష్టంచేశారన్నారు. అయినా ఆయన అవసరమైన సమయంలో పార్టీని వీడి వెళ్ళటం దుర్మార్గమన్నారు. ఇలాంటి నిర్ణయాలు సరైన విధానం కాదని వైయస్సార్సీపి క్యాడర్, నాయకులు అర్థం చేసుకోవాలన్నారు. పార్టీ ఎవరికీ అన్యాయం చేయదని వివరించారు.



గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని కనీసం రెండు స్థానాలైనా కేటాయించాలని బీసీ సభ తీర్మానం చేసి చంద్రబాబునాయుడుకు వివరించినా స్పందించలేదన్నారు. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి బీసీలకు అత్యధిక స్థానాలు కేటాయిస్తూ, అందులో రెండు పార్లమెంటు స్థానాలను లియాదవులకే ఇవ్వటం మా సామాజిక వర్గానికి గుర్తింపు, గౌరవం, రాజకీయ ప్రాధాన్యత కల్పించినట్లేనన్నారు. అంబటి రాంబాబు, అనిల్ కుమార్‌లు జగన్మోహన్‌రెడ్డికి విశ్వాస పాత్రులని వీరిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.

సమావేశంలో బీసీ సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సీపి అనుబంధ సంఘాలు భాద్యులు తదితరులున్నారు.

## జగన్‌ను నమ్మితే మిగిలేది కన్నీళ్లు, నిర్వేదమే: ప్రత్తిపాటి



చిలకలూరిపేట మేజర్‌న్యూస్

జగన్‌ను నమ్మితే ఎవరికైనా చివరకు మిగిలేది కన్నీళ్లు, నిర్వేదమే అన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లా రావు. తన, పర అన్న బేధం లేకుండా నమ్మి వచ్చిన ప్రతిఒక్కరిని నిండాముంచి, రోడ్లపై వదిలేయ డమే అతడికి తెలిసిన విద్య అని ఆయన ఎద్దేవా చేశారు. షర్మిల, ఆర్కే, బాలినేని మొదలు ఇటీవల వైకాపా అభ్యర్థిత్వాల ఖరారులో బదిలీలు అయిన వైకాపా ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జుల కథలే అందుకు నిదర్శనమన్నారు ప్రత్తిపాటి. చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెదేపా శ్రేణులకు జరిగిన సమగ్ర శిక్షణ కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లా రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా ప్రజలతో ఏ విధంగా మమేకం అవ్వాలి, ఓటర్ల జాబితా పరిశీలన, బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ తదితర కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా సమాయత్తం కావాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి జాబితాలోని లోటుపాట్లను పరిశీలించాల న్నారు. సామాజిక మాధ్యమాల్లో పార్టీ పరంగా ప్రచారాలు, పార్టీ మేనిఫె స్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యంగా చేసుకుని శ్రేణులంతా శ్రమించా లని కోరారు. బూత్ కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు గ్రామ, మండల కమిటీలను సమన్వయం చేసుకుంటూ ముందు కు సాగాలన్నారు. బాగా పనిచేసిన తెదేపా నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జుల ను అభినందించారు.

అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ జగన్ వ్యక్తిగత, రాజకీయ జీవితాలు రెండింటిలో పదేళ్ల క్రితం దగ్గరగా ఉన్నది ఎవరు, ఇప్పుడు వారెక్కడ ఉన్నారో అన్న ఒక్కటి గమనిస్తే చాలు అతడి విశ్వసనీయత ఏంటో ఇట్టే అర్థమవుతుందన్నారు. నమ్మించి తడిబట్టతో గొంతులు కోసే అలాంటి మనస్త త్వం ఉన్న వ్యక్తికి అధికారం ఇచ్చి రాష్ట్ర ప్రజలు కూడా అన్ని విధాలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం చేపట్టిన "నేటి దినపత్రిక సూర్య" అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులు కావలెను. ఆసక్తిగల వారు సంప్రదించగలరు.

చిలకలూరిపేట రూరల్, నాదెండ్ల, నరసరావుపేట రూరల్, నరసరావుపేట క్రైం, బెల్లంకొండ, ముప్పాళ్ళ, అచ్చంపేట, క్రోసూరు, అమరావతి, రొంపిచర్ల, నకరికల్లు

బి.నరసింహారావు, బ్యూరో ఇన్‌చార్జి

సెల్ : 98499 96624


## కారంపూడి ఎంపీపిగా బొమ్మిన సావిత్రి అల్లయ్య

**శుక్రవారం బాధ్యతలు చేపట్టే అవకాశం**

**కాపులకు అవకాశం కల్పించిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి**

కారంపూడి, మేజర్‌న్యూస్

పదవుల పంపిణి ఒప్పందంలో భాగంగా కారంపూడి మండల ఎంపీపిగా కారంపూడి 2 ఎంపీటీసీ బొమ్మిన. సావిత్రి అల్లయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టానున్నారు. ఇప్పటివరకు ఎంపిపిగా పనిచేసిన మేకల శారద శ్రీనివాసరెడ్డి నేటి ఒప్పందం ప్రకారం ఎంపిపి పదవికి సెలవు పెట్టడంతో ఉపఎంపిపిగా ఉన్న కారంపూడి 2 వైసీపీ ఎంపీటీసీ బొమ్మిన సావిత్రి అల్లయ్యకు వైఎస్ఆర్సీపీ మాచర్ల నియోజకవర్గ అధిష్టానం మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కాపు సామజికవర్గానికి చెందిన బొమ్మిన సావిత్రి అల్లయ్యకు ఎంపిపి పదవిని కేటాయించారు.



ఈనేపథ్యంలో బొమ్మిన. సావిత్రి అల్లయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.